**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.20.08.2018.**

# <u>కేరళ వరద బాధితులకు ఐ.పి.ఎస్ సంఘం ఆర్థిక సహాయం</u>

గత వందేళ్ళలో ఎన్నడూ లేని విధంగా కేరళ రాష్ట్రం ఎడతెరిపి లేని వానలు వరదలలో అతలాకుతలం అవుతుంది. అక్కడి ప్రజలు వరదలు వలన కనీస అవసరాలు కూడా లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరద బాధితులకు సహాయార్ధం ఆంధ్రప్రదేశ్ ఐ.పి.ఎస్ సంఘం వారు వెంటనే ఆర్థిక సహాయం అందిచాలని నిర్ణయించుకున్నారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐ.పి.ఎస్ సంఘం వారు వారి ఒక్క రోజు వేతనాన్ని ఆర్థిక సహాయంగా కేరళ రాష్ట్రానికి అందించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐ.పి.ఎస్ సంఘ కార్యదర్శి శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు తెలియ జేశారు.

--xx--